# కల్యాణి... కల్యాణి!

మొక్కపాటి
శివాజీ



'నీకు సాముద్రికం వొచ్చునటగా?' చెట్టు నీడని చల్లగా కూచున్నాం.

'వొచ్చివుండాలా?' అన్నాను కొంటెగా.

'నా చెయ్యి ... ఎలావుందో చూడు...'

చాపిన ఆ చేతిని చూడ్డానికి సాముద్రిక శాస్త్రమే రావాలా!

'చెప్పు చూద్దాం...' అంది కల్యాణి, మరికొంచెం దగ్గరకు జరిగి.

'ఏముంది? వైద్యవృత్తి, స్వతంత్రం అంటే పూర్తిగా స్వతంత్రమూకాదు: కాదంటే పూర్తిగా కాకమానదు. ద్రవ్య లోపం వుండదు కాని, తిండి సుఖం సున్న. ఎంత సంపాదిస్తేనేం, భోజన సౌఖ్యం లేకపోయాక...'

'నీకెంతసేపూ తిండిగొడవే. మిగిలినవి... అవి చెప్పు. లేనిదెందుకు!'

'గృహం. గృహయోగం, వాహనయోగం వున్నాయి కాని, ప్రస్తుతంలో కొంచెం స్ఫుటంగా కనబడటంలేదు...'

'నా బ్యాగులో బ్యాటరీ లైటుంది. వెయ్యనా?...ఇంకా...'

వెలుతురు బాగావుంది. సూర్యాస్తమయం కాలేదు.

'ఏం చెప్పను? అసలు నీకే సౌఖ్యం కావాలి?...'

'వాక్యావలపిందెందుకు? వున్నదేదో చెప్పు, నీ శాస్త్ర ప్రకారం...పురుషులు...'

గొంతు అదోవిధంగా అయింది. 'అసలు నేను అలాంటిదాన్నంటావా? అది చెప్పు చూద్దాం!'

ఆ విషయాన్ని గురించి చెప్పడానికి నాకు అట్టేసేపు పట్టలేదు. 'నువ్వా? నువ్వు...చాలా మంచిదానివి. సర్వకాలముల యందూ పాతివ్రత్యం ఆరాధించే సీత, సావిత్రి, దమయంతివంటి సాధ్వీమతల్లుల సంతతికి చెందినదానివి...'

కొంత జ్ఞానం, కొంత జ్ఞాపకం...

...మూర్తి, మా వాడు, రోజూ కనిపించేవాడు, నాలుగురోజులు మాయమై, సరిగ్గా నేను కాలేజీకి బయలుదేరుతుండగా ఊడిపడ్డాడు: 'ఇంకా ఇలాగే ఉన్నావా? రారా తెములు దబ్బున' అనుకుంటూ. నేను అలిస్యంచేస్తూవున్నట్టు అక్కడికి.

'ఏమిటోయ్ తొందర? అయినా యిన్నాళ్లూ నువ్వు ఎక్కడికి వెళ్లినట్టు? ఏయేదేశాలు చక్కబెట్టినట్టు...' అన్నాను తాపీగా.

'అన్నీ చెప్పడానికి ఇప్పుడు టైంలేదు నువ్వు ముందర బట్టలువేసుకో కాలేజీకి పోతూ మాట్లాడుకుందాం.'

బట్టలు వేసుకోడానికి నాకు సుమారు అయిదునిమిషాలు పట్టింది. అంతకన్న నాకు సమయం మావాడు చిక్కనిస్తేగా!

సగందూరంకూడా నడిచివుండం ఉన్నట్టుండి: 'నువ్వు ఈవాళ కాలేజీ మానే

పోయ్యాలిరా మరెక్కడికైనా వాలి. కొన్ని స్మితంగా మాట్లాడుకోడానికి వీలైన చోటికి' అన్నాడుమూర్తి. వాడి కంఠం ఆతురతతో జీరపోయింది.

కాలేజీ మానెయ్యడం ... నేను ఇంకా ఆలోచిస్తూ ఉండగానే! 'అవతల కొంపలు మునుగుతోంటే ఈకాలేజీ ఏమిట్రా నీకు? ఆపాఠం ఏదో నేచెబుతాగా, రాబాబా' అన్నాడు మూర్తిగట్టిగా. నాకంటే రెండు క్లాసులువాడు పైని.

'అసలు నువ్వు పరీక్ష డెకేసరికే పట్ట పగలు సప్తర్షిమండలం కనిపించింది. అయినా నీమొహం నువ్వు నాకు పాఠంచెప్పే దేమిటి! నాకేం కొంపమునిగే పనిలేదు; నీకుంటే నువ్వు మానెయ్యి. తాచెడ్డకోతి...'

'ఒరేయ్! ప్రాణ మిత్రుడివి అంటే నువ్వురా! నావని ఒహటీ, నీవని ఒహటీట్రా దౌర్భాగ్యుడా! నీ కవసరంవాస్తే నేను సహాయం చెయ్యొద్దుట్రా! ఇంత స్వార్థమా దాంతస్వారవలా!'

'అసలువనేమిటో చెప్పకుండా...'

'అరె అ స లు నన్ను చెప్పనిస్తేనా! చెప్తాను రారాబాబా అంటే, కాలేజీకిపోతా నని భీష్మించుకున్నవాడితో నేను ఎల్లా చెప్పను? కాస్త ఆలోచించాలి, బుర్ర అనేది వుంటే...'

ఆ తరువాత వాడితో వాదించడం మంచిది కాదనిపించింది, నా అవయవాల్లో ఎన్ని లోపాలు కనిపిస్తాయోనని...

'కాని! ఈ రోజుకు, నా చదువు ధ్వంసం, నీ ధర్మమా అని సదునడు. ఎక్కడికి పోదాం అంటావు యింతకీ?' అన్నాను. ఏం చెయ్యను, ప్రాణమిత్రుడి ప్రాణం మీదికి వాస్తే! నాలుగు రోజులయి కాంటీనులోనూ లేక, కామను రూము లోనూ లేక, సినిమాల దగ్గరా లేక — మూర్తి చాలా కష్టంలోనే వుండివుండాలి.

తిన్నగా పార్కులోకి తీసుకొని వెళ్లాడు. 'ఇన్నాళ్లూ వీడు ఏమయాడోనని నీకు కించిత్తయినా ఆదుర్దా పుట్టిందిరా? రోజూ కనిపించే మైలురాయి కనిపించక పోతేనే మనిషి అన్నవాడు 'ఏ మ యి ం ది చెప్మా' అనుకుంటాడే! నువ్వు ఏమున్న స్నేహితుడివిరా!'

'నా గుణగణాదులు పాడడానికా కాలేజీ ఎగ్గొట్టించింది?' అన్నాను. కొంచెం కోపం వటస్తూ.

మూర్తి వెంటనే తగ్గాడు. 'ఇంద ఈ సిగరెట్టు తగలెయ్. మెల్లిగా చెపుతూ వుంటాను. శ్రద్ధగా విను. పనికిమాలిన చొప్పదంటు ప్రశ్నలు వెయ్యకు!' వాడొక సిగరెట్టు అంటించాడు.

'నాలుగు రోజుల్కితం 'ఆవిడ' కనిపించింది.'

'ఏవిడ?' రోడ్డు మీద కళ్లు తెరుచుకుని నడిస్తే డెబ్భైమంది 'ఆవిడ'లు కనిపిస్తారు. నాకు 'ఆవిడ' ఎవరో తెలియదు మరి. వీడికా...పెళ్లికాలేదు:

'అందుకే చొప్పదంటు ప్రశ్నలు వెయ్యకుండా శ్రద్ధగా వినరా గాడిదీ' అన్నాను. వళ్లు మండి ఛస్తోంటే మధ్యన యీ అడ్డు సవాళ్లేమిటి?' వాడికి నిజంగా వొళ్లుమండే వుంటుంది. కాని అనవసరం.

'మరి ఆ వి డె వ రో నాకు తెలీదు' అన్నాను సెంకెగా. వాడి ధోరణి చూస్తే తెలియవలసిన అవసరం లేనట్టే వుంది. తెలియకపోతే ప్రమాదం కూడా లేక పోవచ్చు. అయినా, నాకేదో పెద్ద తెలిసి వున్నట్టు వాడు మాట్లాడ్డం యెందుకు?

'ఆవిడేనయ్యా— కల్యాణి' అన్నాడు విసుగ్గా.

'ఎవరు? కాలు విరిగిన బట్టాగుర్రంలా కొంకర టెంకరగా నడుస్తుంది—'

'అందుకే నిన్ను చూస్తే వొళ్లు మండేది. ఎప్పుడూ వక్కదార్లోకి లాగడానికే చూస్తావు కదా! ఆవిడలోని గొప్పతనం అందం, నీకేమన్నా తెలిశాయా? వొంకర నడకటు, వొంకర నడక! బుద్ధి వొంకర వున్నవాడికి అన్నీ వొంకరగానే కనిపిస్తాయి...'

మూర్తికికోపం రావడమేకాదు; గట్టిగా వొచ్చింది. వీడికి కల్యాణిమీద అభిమానం అని నాకు యిట్టే తెలిసిపోయింది. ఆమె నామాంతరం ('వుచ్చు పెసలు' అని ఆమె వలువరపయొక్క అందాన్ని మాచిస్తూ పెట్టినది) ఉచ్చరించివుంటే, నాకు తప్పకుండా దేహశుద్ధిచేసి వుండేవాడు, స్నేహితుణ్ణని అయినా ఆలోచించక. అంతవరకు నే లేచినవేళ బాగుంది!

'పర్లేదు, రోజూ కనిపిస్తుందికదా! విశేషం యేముంది. కొంపముణిగాని మొలవ లేదు కదా వున్నట్టుండి!'

నా మాటల్ని వాడు పూర్తిగా గుర్తించినట్టు లేదు. ఏదో ధోరణిలో పడ్డాడు. 'ఎక్కడ కనిపించింది నీకు?' అన్నాను. కథ నడవాలిగా. పైగా అటువంటి విశేషం ఉంటే వాడే చెపుతాడు!

'అసలు కల్యాణీ నేనూ హైస్కూల్లో కూడా కలిసి చదువుకున్నాం అవి నీకు తెలియదేమో! చాలా మంచి పిల్ల. ఇంట్లో ఏదో ఇబ్బందివల్ల ఒకటి రెండేళ్లు పరీక్ష తప్పింది. లేకపోతే నీలాంటి దౌర్భాగ్యుడి క్లాసుమేటు అయే దురవస్థ తప్పేది...'

గాలి నా మీదికి!...కొంచెం విసురుగానే తిరుగుతోంది. వూరుకోడం మంచిది.

'ఆ రోజుల్నించి నాకు బాగా పరిచయం. వాళ్ల అమ్మా నాన్నా కూడా నన్ను బాగా యెరుగుదురు...'

'వాళ్ల యింటికి వెడుతూ వొస్తూ వుండే వాడివి కాబోలును.'

'లేకపోతే యింతమంది వుండగా నన్నే ఎట్లా యె రు గు దు రు! చొప్పదంటు ప్రశ్న...'

'అబ్బే! నీ తెలివి తేటలకి కలిగిన ఘనతమాత్రం కాదని...అంతే...'

'మొన్న వాళ్లింటికి వెళ్లాను...వాళ్ల వాళ్లెవరూ యింట్లో లేరు. ఎంతో సేపు పిచ్చాపాటీ మా ట్లా డు కుం టూ కూచున్నాం...'

'చైనా విషయం ఏమన్నా వొచ్చిందా?...'

'నీ తలకాయ విషయం వొచ్చింది... ఇల్లా గాడిద ప్రశ్నలు వేస్తుంటే నే నసలు మాట్లాడను. ఏదో అప్పుడివని చెపుతోంటే, యీ ప్రశ్న లేమిట్రా మధ్యని, నాకు కోపం తెప్పించడానిక్కాని...'

'మరి యెంత సేపయినా, దిక్కుమాలిన ఉపోద్ఘాతంతోనే సరిపోతే...'

'ఉండు మరి. మాటపెకలనివ్వవా?.'

'చెప్పు. నావ్వకుండా కానియ్...'

'అదే. తిరా...సరే చా లా సే పు మాట్లాడుకుంటూ కూచున్నాం. ఎంతో ఆప్యాయంగాను, ఎంతో 'యిది' గాను మాట్లాడింది. అదివరకెప్పుడూ అంత 'యిది'గా లేదు...'

'ఒక్కొక్కరోజు అల్లా వుంటుంది. 'మూడ్'ని బట్టి. కొ న్నా ళ్ల కో సా రి వాస్తుందట అల్లాగ...శా స్త్ర కా రు లు

1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండునెలల్లో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ ట్రాన్సుఫరు, సంతానం జననం, వివాహం సుఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1–25 లకే పంపెదము. పోస్టేజీఅదనం ఒకదఫా చూచినతృప్తి చెందగలరు.



PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B 86. JULLUNDUR CITY.

తెల్ల మచ్చలకు
ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "SWETARI" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya
(A.P.) P O. Katrisarai (Gaya)

తెల్ల వెంట్రుకలుండవు

రంగువేయడం మాకు ఇష్టంలేదు. కాని "మా ... ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటినుండి వెంట్రుకలు నల్లనిగామార్చి, ఆయుష్యాంత నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర: రు. 10/-

Western India Co., (S.R.)
P.O. Katri Sarai (Gaya)

ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి, ఆంధ్రసచిత్ర వారపత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

# కళ్యాణి...కళ్యాణి!

అంటాడు.'

'ఒరే సిది విక్కచ్చి అయిన మట్టి బుర్ర. వాళ్ళవాళ్ళు లేనప్పుడు 'అంత ఫ్రీగా మాట్లాడింది' అంటే,...కొన్ని వూహించలేవేం? పరీక్షలు పాసు అవడానికి పనికివొచ్చే తెలివితేటలు కొన్ని ప్రపంచం అర్థం చేసుకోడానికికూడా ఉపయోగించు...వూహించలేవూ...'

'ఊహాగానంవల్ల ప్రమాదం వుండొచ్చు. పరిస్థితులు యధాతధంగా గ్రహించడం మంచిది.'

'కల్యాణి నన్ను ప్రేమిస్తున్నట్టు మొన్న నిశ్చయం అయిపోయింది నా మనస్సులో, నువ్వు ఏమన్నా అను...'

నేనేమంటాను మధ్యని! వాడి ధర్మమా అని, విషయం త్వరగా బైట పడేశాడు. డొంకతిరుగుడు తగ్గించాడు. కనీసం మధ్యాహ్నం అయినా కాలేజీకివెళ్ళే అవకాశం కలగచ్చు.

'అయితే శుభం. కానీయ్' ఈ మధన పడడం యెందుకు? హాయిగా తీయగా వుండకుండా?' అన్నాను ముక్తాయింపు శైలితో.

మూర్తికి కొంచెం విసుగు వచ్చినట్టుంది. 'దున్నపోతు యీనింది అంటే దూడను వెంటనే కట్టెయ్యమన్నవాడు నీకు చిన్నతమ్ముడు అయివుండాలిరా!...




అంతా సిద్ధం అయినట్టు మాట్లాడతావేం? గ్రంధం పూర్తయినట్టు!...'

'ఇంక గ్రంధానికేముంది! నీ హృదయావేదన ఆ మహాస్వాధ్వికి తెలియపర్చడం, ఆమె ఆమోదిస్తే... ఆమోదిస్తుందని నీధైర్యం కనుక—యిక మిగిలినదీ ఒకరు చెప్పేదేముంది...'

'అక్కడే వొచ్చింది చిక్కు. ఆమెకు తెలియబరచడం యెల్లాగా, అని...'

'మొన్న అంతసేపు మాట్లాడేవన్నావు, కొన్ని నీసంగతి చెప్పుకోలేక పోయావా?' అన్నాను.

'అదేరా! చెప్పడం నాచాతకాలేదు. రెండ్రోజుల్నించి ప్రయత్నం చేస్తున్నాను. కావటంలేదు...'

'అయితే మానెయ్. మన బ్రహ్మచర్యం మనకు వుండనేవుంది...'

'యేడిసినట్టేవుంది నీ సలహా! అవతల అంత సుముఖంగావుంటే, ఊరుకోడం యెల్లాగరా?'

'అయితే యేంచేద్దామంటావు?'

'ఒకలవ్‌లెటరు రాసిపడేస్తే, పేచీలేని పని...సంగతి తెలిసిపోతుంది.'

'లవ్‌లెటర్! నీ తెలివితేటలు తగులబడ్డట్టున్నాయి. యిటువంటి పేచీ వ్యవహారాలు నోటిమాటమీద జరగడం మంచిది. అసలు:మనిషికి యిష్టం లేకపోతే, ఆకాగితం ప్రిన్సిపాలుకు అందుతుంది; నీకు శాస్తి జరుగుతుంది...'

'అమ్మాత్రం నాకు తెలియవట్టే! మహాతెలివైనివాడు వొచ్చాడు సలహా యియ్యడానికి! ఆమెచేతికే అందేటట్టు చేస్తాను. ఇక కల్యాణికా, నామీద బ్రహ్మాండమైన మోజుగావుంది...'

'అని నీ అభిప్రాయం.'

'అది నిశ్చయం. అనుమానం యేమీ లేదు...'

'అయితే ఆలశ్యం దేనికి?...ఒక ప్రేమలేఖ రాసి పడెయ్యలేక పోయావూ... ఏదో ఒక నమూనా చూసి.' విషయం సులువుగా తేల్చేశాను.

'ఈ నాలుగురోజుల్నించీ ఏం చేస్తున్నాననుకున్నావు! చాలా ప్రయత్నం చేశాను. కుదరలేదు.'

'కుదరక పోడానికేముంది? ప్రేమలేఖలు అన్నాయిగా మన సాహిత్యంలో! కష్టం

యేమిటి ? ఒకలేఖ కాపీచెయ్యడం, నీపేరున సంతకంపెట్టి పంపడం...'

'అదే కుదరడంలేదురా...'

'పోనీ, వేలుముద్ర చిత్తగించు...'

'అందుకే నిన్ను ... తెలుగులో అయితే నేను ఏదో రాశేద్దును, అవాకులో చవాకులో...ఇంగ్లీషులో కావాలి.'

'ఆమెకు తెలుగురాదా ?'

'రాకేం. బాగా వొచ్చును. ఎంత తెలుగువాళ్లయినా 'లవ్‌లెటరు' అన్నది యింగ్లీషులో వుంటేనే దాని అందం. మన ఇంగ్లీషుభాషా పాండిత్యం యెంతటిదో నీకు తెలుసునుకదా...'

'ఆహా ! తెలియకేం. మనలాంటివాళ్లు చేసే చిత్రహింస చూడలేకేగదా, యింగ్లీషు వాళ్లు భారతదేశం వొదిలి పారిపోయింది ! ...పోనీ హిందీలో వ్రాయి. దేవభాషగా ఈమధ్య ప్రమోటు అయింది !'

'ఆమెకు హిందీరాదు. నువ్వు చెప్పు. నా దస్తూరీతో వ్రాసి పంపిస్తాను ... మూడు రోజుల్నించి అహోరాత్రాలు ప్రయత్నించినా నావల్లకాకనే నీ సహాయం కావలసి వొచ్చింది. ఆ దౌర్భాగ్యపు భాష నాకు లొంగలేదు...అదీ సంగతి.'

టూకీగా విషయం తెల్పేశాడు మూర్తి. 'నావల్లకాదు' అని అనడం యెలా ? నేను లవ్‌లెటరు చెప్పడం, మూర్తి పట్టిపట్టి చక్కగా వ్రాయడం మాత్రమే నే నెరుగుదును.

మరునాడు బస్సుస్టాండుకి కాలేజీకి మధ్యదారిలో మూర్తి నోటుబుక్కు సరిగ్గా వాడి మొహాన్నవేసి కొట్టి: 'యింతఫూల్లా ప్రవర్తిస్తావనుకోలేదు !' అని కల్యాణి కుబుసం విడిచిన తాచులా చరచరా పాగిపోడం నా కళ్లతో నేను చూచాను...

...'అక్కడే పొరపాటు పడుతున్నావు. నాకు పురుషులంటే...అపరిమితమైన యిష్టం...' తన ముఖం నా ముఖానికి దగ్గరగా పెట్టింది. వొళ్లో అలా వాలిపోయింది. వారం క్రితం...

'జ్ఞాపకం ఉన్నానా? మరిచి పోయావా!' అంది ఎంతో చనువుగా, ఆ స్త్రీమూర్తి.

జ్ఞాపకం ! కొద్ది సేపటికికాని రాలేదు కాలేజీ, నోటుబుక్కుతో మూర్తి మొహం బద్దలవడం, లవ్‌లెటరు ... జరిగి చాలా కాలం అయింది.

'జ్ఞాపకం లేకేం ! తప్పకుండా జ్ఞాపకమే' అన్నాను 'మీరు' అనాలా, 'నువ్వు' అనాలా అన్న సందేహం పైకిరాకుండా, జాగర్తగా.

'అయితే నా పేరుచెప్పు !' కొంటెగా సవాలు.

నిజంగా అయితే ... చటుక్కున ఆమె పేరు జ్ఞాపకం రాలేదు. మనస్సనే చెత్తబుట్టలో త్వరత్వరగా వెతుకుతున్నాను ...

విజయగర్వంతో అన్నది ఆమె : 'నీకు జ్ఞాపకంలేదు. అవునా ! ఒప్పుకుంటే సరి పోలా?...' నవ్వింది.

నవ్వింది. పళ్లు బైట పడ్డాయి.

'పుచ్చుపెసలు!' అన్నాను విజయంతో. పూర్వజన్మ స్మృతి మెరుపులా వొచ్చింది.

'నీ బుద్ధులు పోనిచ్చుకున్నావు కావు, అప్పటికీ యిప్పటికీ. ఏదో పెద్దమనిషివి అయ్యావు అనుకున్నాను కాని...'

'నీతో చదువుకున్నాక పెద్ద మనిషిని యెల్లా అవుతాను చెప్పు...కల్యాణీ!' పేరు అది! అప్పటికి జ్ఞాపకం వొచ్చింది.

తరువాతి పది నిముషాల్లో, తానేం చేస్తున్నది, ఆవూరు యెందుకు వొచ్చింది ...పై ఆదివారం నేనామెను ఎక్కడ కలుసుకోవలసింది చెప్పింది. నేనెక్కడ వున్నది. ఏమిచేస్తున్నది కనుక్కుంది. నేను వెళ్లకపోతే తరువాత నిలవేసి అడిగేటందుకు కాబోలు !

వెళ్లాను, ఆమె క్వార్టర్సుకి. హాస్పిటలు పక్కనే వున్నాయి. ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. మంచి 'కేకు' బిస్కట్లు తినిపించింది. కాఫీ తెప్పించింది.

'ఇంతకంటె ఇక్కడే మీ దొరకవు. దరిద్రం. ఏదో కొ అయినా తినాలనిపించేటే వరొంటురోడ్డుదాకా పోవాలి. ఒకర్తినీ వెళ్లలేను. నీలాంటి స్నేహితుడు దొరకినప్పుడు తప్ప వెళ్లడం కుదరనూ కుదరదు...'

తీసుకొని వెడతానని వొప్పుకున్నాను. ఆమెను వూరంతా తిప్పాను. కాదు కాదు... నన్నే ఆమె ఊరంతా తిప్పింది. సినిమాకు తీసుకొని వెళ్లింది. డబ్బు ఆమే ఖర్చు పెట్టింది. కాదంటే దెబ్బలాడింది.

అడయారు వెళ్లాం. బీచికి వెళ్లాం. ఏకాంతంగా కూచున్నాం. పూర్వగాథలు నెమరువేసింది. మనక్లాసు మేటు ఫలానా అమ్మాయి చెడిపోయిందిట తెలుసా ! ఫలానా వాడు ఫలానా ఆమెను చాలాకాలంగా ఉంచుకున్నాడుట తెలుసా ! ... ఒక గంటసేపు విన్నాను. ఇంకాఎక్కువే అయివుండొచ్చు...

...నేను ఏంచేశానో చెప్పలేను. ఎందుకు చేశానో చెప్పలేను. శరీరం వేడెక్కింది కాని నా పెదవులు అంత శీతలాన్ని ఎన్నడూ రుచిచూడలేదు. తరువాత కాల్చిన రెండు సిగరెట్లూ ఎందుకు ఆరిపోలేదో మాత్రం తెలియదు.

అసలు ఆ పొగ అయినా, గడ్డకట్టి క్రింద పడకుండా పైకి ఎలా పొగలిగిందో నన్నడిగి ప్రయోజనంలేదు. ●

